

స్వాధీనం చేసుకున్న నగదు, సెల్‌ఫోన్లను చూపిస్తున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

## 9 మంది పేకాటరాయుళ్ల అరెస్టు

### రూ.29,740 నగదు, 7 సెల్‌ఫోన్లు, 3 బైక్‌లు స్వాధీనం

కాశీబుగ్గ, నవంబర్ 5 : ఎనుమాముల పోలీసు స్టేషన్ పరిధిలోని ఎస్‌ఆర్ నగర్‌లో కొప్పుల అనిల్ నివాసంలో పేకాడుతున్న 9 మందిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. రూ.29,740 నగదుతో పాటు 7 సెల్‌ఫోన్లు, 3 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన వారిలో లక్ష్మీపురంకు చెందిన అంబి పోషాలు, గిన్నారపు ప్రవీణ్, ఎస్‌ఆర్‌నగర్‌కు చెందిన కొప్పుల అనిల్, మిట్లపల్లి కృష్ణ, కీర్తినగర్‌కు చెందిన చక్ర వర్తుల శ్రీనివాస్, కాశీబుగ్గకు చెందిన పల్లకొండ సాంబరాజు, నెక్కమల్ల వెంకటేశ్, వనం రఘు, గనిపాక సుధాకర్ ఉన్నట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. సీఐ రాంబాబు, ఎస్సైలు శరత్‌కుమార్, పోగుల శ్రీకాంత్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రచార వాహనంపై కాంగ్రెస్ గూండాల దాడి

- రోడ్డుపై వెళ్తుండగా అడ్డుకుని ఫ్లెక్సీ చించివేత
- అడ్డుకున్న గులాబీ శ్రేణులతో దురుసు ప్రవర్తన
- వారించిన పోలీసులతోనూ వాగ్వాదం
- కాంగ్రెస్ నేతల తీరుతో ప్రజల విస్మయం



బీఆర్ఎస్ ప్రచారం రథంపై ఉన్న ఫ్లెక్సీని చింపుతున్న కాంగ్రెస్ గుండాలు

పరకాల, నవంబర్ 5 : ఎన్నికల ప్రచారంలో హస్తం పార్టీ అరాచకాన్ని ప్రారంభించింది. ఇప్పటికే తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని వంచిస్తున్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణ గడ్డపై గూండాగిరి తనాన్ని చూపిస్తున్నది. ప్రశాంతంగా ఉన్న తెలంగాణ గడ్డపై శాంతిభద్రతల సమస్య తలెత్తేలా కుట్రలు పన్నుతున్నది. ఒక వైపు బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల సంక్షేమానికి పథకాలను రూపొందిస్తుంటే.. కాంగ్రెస్ తెలంగాణ ప్రజల మధ్య చిచ్చు పెట్టి లబ్ధి పొందేందుకు పథకాలను రచిస్తున్నది. తాము నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారానికి ప్రజాధారణ లేకపోవడంతో ఎన్నికల్లో ముందే ఓటమిని గ్రహించిన ఆ పార్టీ నాయకులు కింది శ్రేణులను బలి పశువులను చేసేందుకు రెచ్చగొడుతున్నారు. అందుకు పరకాల పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ ప్రచార వాహనంపై కాంగ్రెస్ గూండాలు చేసిన దాడే నిదర్శనం. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణంలో ర్యాలీ నిర్వహించి, బస్టాండ్ సెంటర్‌లో కార్నర్ మీటింగ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి మాట్లాడుతుండగా అటువైపుగా బీఆర్ఎస్ ప్రచార వాహనం వచ్చింది. మీటింగ్‌కు హాజరైన ప్రజలు వాహనం వెళ్లేందుకు దారి ఇస్తున్న క్రమంలో కొంత మంది కాంగ్రెస్ గూండాలు వచ్చి బీఆర్ఎస్ ప్రచార వాహనం ముందుకు చేరుకుని రథాన్ని అడ్డుకుని దాడి చేసే ప్రయత్నం చేశారు. వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసులు వారిని చెదరగొట్టేందుకు ప్రయత్నించారు. కొంత మంది పోలీసులపై కూడా దురుసుగా ప్రవర్తించారు. ఈ సమయంలో ఎస్సై రమేశ్ నాయక్ వారిని చెదరగొట్టి ప్రచార వాహనాన్ని అక్కడి నుంచి పంపిస్తుండగా మరికొంత మంది హస్తం గూండాలు ప్రచార రథం వద్దకు చేరుకుని వాహనంపై ఉన్న ఫ్లెక్సీని చించివేశారు. కాగా, ఎన్నికల ప్రచారంలోనే ఇన్ని ఆగడాలు, గూండాయిజం చేస్తున్న కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇంకెన్ని ఆగడాలు చేస్తుందోనని స్థానికులు విస్మయం వ్యక్తం చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED

★ జనగామలోని హేమ హ్యుందయ్ కార్ షోరూం నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. (2 వీలర్ కలిగి ఉండాలి) ఏదైనా డిగ్రీ పూర్తి వివరాలకు బయోడేటాతో 06-11-2023 నాడు ఉ|| 11.00 నుండి సా|| 5.00 వరకు సంప్రదించగలరు. సంప్ర: హేమ హ్యుందయ్, హైదరాబాద్ రోడ్, జనగామ. సెల్: 9154921941
NTW-13449

★ హన్మకొండలోని ప్రముఖ లోన్స్ ఆఫీసు నందు పని చేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. జీతం: 10,000/-, సంప్రదించండి సెల్: 9440805391.
NTW-321463

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

★ *హైదరాబాద్* నందు వృద్ధులను *వారి ఇంట్లోనే ఉండి* చూసుకోవడానికి వర్కర్స్ కావలెను. ఉచిత వసతి, భోజనం. జీ: 15-25 వేలు, ఏజెంట్ కమీషన్: 3-5 వేలు, M/F, 20-50 సం||లు. *హేమ హోమ్ హెల్త్‌కేర్*-7330746999.
NT-320244

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-315036

HMDA అప్రూవ్డ్ ప్లాటు

★ దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

PLOT FOR SALE

★ మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు అతి తక్కువ ధరలో ప్లాట్లు. 121 చ.గజాల ప్లాట్ రూ. 2 లక్షలు. సెక్యూరిటీ, ఫెన్సింగ్, గేటు, స్పాట్ రిజిస్ట్రేషన్. 8179608180.
NT-318000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
| --- | --- |
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565



పట్టుకున్న గంజాయిని చూపుతున్న పోలీసులు

## 11కిలోల గంజాయి పట్టివేత

### నిందితుడి అరెస్టు

కాజీపేట, నవంబర్ 5 : ఒడిషా రాష్ట్రంలో గంజాయి కొనుగోలు కాజీపేట రైల్వే స్టేషన్ ముందు ఆటో ప్రాంగణంలో విక్రయించేందుకు సిద్ధంగా ఉన్న ఓ వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. అతడి నుంచి 11 కిలోల గంజాయి, సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. కాజీపేట పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఏసీపీ డేవిడ్ రాజ్ మాట్లాడుతూ.. పట్టణంలోని ఆటో స్టాండ్ సమీపంలో శనివారం ఓ వ్యక్తి బ్యాగుతో అనుమానాస్పదంగా కనిపించగా, ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ సంజీవరావు సహకారంతో పోలీసులు బ్యాగును తనిఖీ చేశారు. అందులో 11 కిలోల గంజాయి లభించగా, పోలీసులు ఆ వ్యక్తిని స్టేషన్‌కు తరలించారు. నిందితుడు బీహార్ రాష్ట్రం, మధుబాని జిల్లాకు చెందిన కూరగాయల వ్యాపారి శత్రుదన్ భోగేందర్ మహతోగా గుర్తించామన్నారు. ఆర్థిక ఇబ్బందులతో పాటు తల్లిదండ్రులు అనారోగ్యంతో ఉండడంతో తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు ఎలా సంపాదించాలని స్నేహితుడు సంతోష్‌ను అడుగగా, గంజాయి విక్రయం గురించి చెప్పాడని, ఈ నెల 3న ఒడిషాలోని బర్మాపూర్‌లో మహతో 11 కిలోల గంజాయిని రూ.1800లకు కొనుగోలు చేసి రైలులో కాజీపేటకు చేరుకునాడు. ఆటో స్టాండ్‌లో విక్రయించాలని చూస్తుండగా పోలీసులు పట్టుకున్నారని తెలిపారు. గంజాయి విలువ రూ.2,75,000 ఉంటుందన్నారు. నిందితుడిపై మాదక ద్రవ్యాల అక్రమ రవాణా కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని చెప్పారు. సమావేశంలో సీఐ సార్ల రాజు, టాస్క్‌ఫోర్స్ సీఐ బాబూలాల్, ఆర్పీఎఫ్ సీఐ సంజీవరావు, ఎస్సైలు సీహెచ్ లలిత, వంశీకృష్ణ పాల్గొన్నారు.

## ముగిసిన కుట్టు మిషన్ శిక్షణ శిబిరం

నడికూడ, నవంబర్ 5 : మండలంలోని చర్లపల్లి గ్రామంలో అరవిందో ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టు మిషన్ శిక్షణ శిబిర ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు దురిశెట్టి చంద్రమౌళి, నందికొండ గణపతిరెడ్డి మాట్లాడుతూ.. నెల రోజులుగా భోజన వసతి కల్పిస్తూ మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ అందించినట్లు తెలిపారు. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో మహిళలకు ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నట్లు వివరించారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి స్వయం సహాయక బృందాలు, మహిళల కోసం సౌకర్యవంతమైన భవనాలను ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో దళిత బంధు సమితి మండల కో ఆర్డినేటర్ కోడెపాక కరుణాకర్, సభ్యులు భీముడి నాగిరెడ్డి, నందికొండ జయపాల్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు బొల్లారం అనిల్, దోమ పవన్, దురిశెట్టి వెంకటేశ్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుడికి ఎమ్మెల్యే పరామర్శ

గీసుగొండ, నవంబర్ 5 : గ్రేటర్ 16వ డివిజన్ గరీబ్‌నగర్ కాలనీ చెందిన పార్టీ డివిజన్ అధ్యక్షుడు పోగుల సంజీవ అనారోగ్యంతో వరంగల్ ఎంజీఎం దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదివారం దవాఖానకు వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఆయన వెంట సుంకరి శివకుమార్ ఉన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న బీఆర్ఎస్ పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు దుశ్యంత్‌రెడ్డి

నర్సంపేట రూరల్, నవంబర్ 5 : క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయని బీఆర్ఎస్ పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు రాయిడి దుశ్యంత్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని సర్వాపురంలో పది రోజులుగా నిర్వహిస్తున్న డివిజన్ స్థాయి క్రికెట్ పోటీలను దుశ్యంత్‌రెడ్డి ఆదివారం పరిశీలించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి వేనుముద్దల శ్రీధర్‌రెడ్డి, ముఖ్య నాయకులు అచ్చ దయాకర్, కొంకీస విఘ్నేశ్, చరణ్, రాజు, రమేశ్, విక్రం ఉన్నారు.

## బెల్ట్ షాపుపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి

సుబేదారి, నవంబర్ 5 : హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుమార్‌పల్లిలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు బెల్ట్ షాపుపై ఆదివారం దాడి చేశారు. రూ.73 వేల 970 విలువైన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. కుమార్‌పల్లికి చెందిన హిల్ల మోన అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు అందిన సమాచారంతో అతడి నివాసంపై దాడి చేసి మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు. దాడిలో టాస్క్‌ఫోర్స్ సీఐ బాబులాల్, ఎస్ఈ వంశీకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ కృష్ణ, కానిస్టేబుళ్లు రాజేందర్, ప్రభాకర్ పాల్గొన్నారు.

### మద్యం నిల్వ చేస్తే కఠిన చర్యలు..

అక్రమంగా మద్యం నిల్వ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ రామకృష్ణ హెచ్చరించారు. ఆదివారం హసన్‌పర్తి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల్లో తనిఖీలు చేశారు. రైస్ మిల్లులు, కోళ్ల ఫారాలను పరిశీలించారు. ఎక్కడా మద్యం దొరకలేదని తెలిపారు. ఎవరైనా మద్యం నిల్వ చేస్తే 18004 252523, 87126 59029 నంబర్లలో సంప్రదించాలని కోరారు. తనిఖీల్లో ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ రమ్య పాల్గొన్నారు.



బెల్ట్ షాపులో స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లు